నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
1
శనివారం 05 ఆగస్టు 2023

వడ్డెరులను ఎస్టీలోకి మార్చాలి

నవతెలంగాణ-సదాశివనగర్

వడ్డెర కులస్తులను బీసీ ఏ నుంచి ఎస్టీలోకి మార్చాలని వడ్డెర సంఘ మండల అధ్యక్షుడు రాపని సహేందర్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వడ్డెర వృత్తి చాలా ప్రమాదకరమైందని, వృత్తిదారులు మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఓసు నాగయ్య, డైరెక్టర్ సంపంగి బాలయ్య, రాపని మారుతి, రాపని సంతోష్, ఓసు చిన్న గంగాధర్, రాపని ఎల్లయ్య, ఓసు నరసయ్య, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ఉద్యోగ భద్రత కల్పించాలని డీటీకి వినతి

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సమగ్ర సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు శుక్రవారం డీటీ గంగాప్రసాద్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భీమ్‌రావ్, భీమన్న, ప్రకాశ్, మాదప్పా, తుకారాం తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

వెట్టిచాకిరి ఇంకెన్నాళ్లు..?

- మా గోడు పట్టరా..?
- రెండో ఏఎన్ఎంల ఆవేదన

నవతెలంగాణ-గాంధారి

ఏండ్లుగా పని చేస్తున్నా తమను పర్మినెంట్ చేసే ఊసే ఎత్తడం లేదని, తమతో ఇంకెన్నేండ్లు వెట్టిచాకిరీ చేయించుకుంటారని రెండో ఏఎన్ఎంలు ప్రశ్నిస్తున్నారు. ఏఎన్ఎంలతో సమానంగా పని చేస్తున్నా.. తమకు వారిలో సగం జీతం కూడా ఇవ్వడం లేదని వాపోతున్నారు. తమకు పనికితగ్గ వేతనం అమలు చేయాలని, తమను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.





వ్యాక్సిన్ వేస్తున్న రెండో ఏఎన్ఎంలు (ఫైల్)

కామారెడ్డి జిల్లాలో 160 మంది రెండవ ఏ ఎన్ ఏంలు సుమారు గత 15 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. కాంట్రాక్ట్ బేసిక్‌లో పనిచేస్తున్న వీరిని ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన 33 రకాల పనులను చేస్తున్నా పనికితగ్గ గుర్తింపు, వేతనం అమలు మాత్రం కావడం లేదు. తమతో ఆన్‌లైన్ పనులు, ఆఫ్‌లైన్ పనులు చేయించుకుంటున్నారని వాపోతున్నారు.

వాస్తవానికి రెండవ ఏఎన్ఎంలను అపాయింట్ చేసుకునే సమయంలో కేవలం ఫస్ట్ ఏఎన్ఎంకు సహాయకురాలుగా ఉండటానికి అపాయింట్ చేసుకున్నారు. వీరి చదువు, ఫస్ట్ ఏఎన్ఎం చదువు రెండు సమానమే. గతంలో వీరు చేసే పని ఫస్ట్ ఎం చేసే పని వేరువేరుగా ఉండేది. కానీ ఇప్పుడు ఒక సబ్ సెంటర్‌లో 5000 మంది ప్రజలు ఉంటే వీరికి ఇరువురికి చెరి 2500 మందిగా సమానంగా ప్రభుత్వం పంపిణీ చేసింది. వీరికి ఫస్ట్ ఎన్ఎంకు సమానమైన విధులు బాధ్యతలు ఉన్నాయి. రెండవ ఏఎన్ఏంలు ఫస్ట్ ఏఎన్ఎం చేసే పనిలో ఎటువంటి మార్పు లేదు. కానీ జీతభత్యాలు లో మాత్రం చాలా తేడా ఉన్నది. ఏఎన్ఎంలకు లక్షకు పైగా వేతనం ఉంటే తమకు రూ.27,300 మాత్రమే ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి 10 గంటల తర్వాత కూడా మెడికల్ ఆఫీసర్ నుండి రిపోర్టులు పంపించాలని మెసేజ్‌లు పెడుతుంటారని, 10 గంటల తర్వాత పెట్టిన మెసేజ్ చూసుకోక పోయినా, ఆ రిపోర్టు తెల్లవారే ఆరు గంటల లోపు పంపకపోయినా షోకాజ్ నోటీసులు పంపిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని వాపోతున్నారు.

ఎన్నో సార్లు ప్రభుత్వానికి రెగ్యులర్ చేయండి లేదా సమాన పనికి సమాన వేతనం ఇవ్వండని విన్నవించుకున్నా వీరిపై ప్రభుత్వం కనీస కనికరం చూపడం లేదు. 2006 నుండి 2018 వరకు రెండవ ఏ ఎన్ ఏం కాంట్రాక్ట్ బేసిక్ లో తీసుకున్నారు. ప్రభుత్వం ఈ మధ్య కాలంలోనే వివిధ శాఖలలో పని చేస్తున్న ఎంతో మందిని కాంట్రాక్టు ఉద్యోగులను, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ను ప్రభుత్వం రెగ్యులర్ చేసింది. 15 సంవత్సరలుగా రెండవ ఏఎన్ఏం ప్రజలకు సేవ చేస్తున్నామని, కరోనా కాలంలో ఎంతో కష్టపడ్డామని తమను కూడా పర్మినెంట్ చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండవ ఏ ఎన్ ఏం లు రెగ్యులర్ చేయాలని కనీస వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నారు.

పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల పట్ల ఆగ్రహం

ఇటీవల తెలంగాణ స్టేట్ మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ 1520 మల్టీపర్పస్ వర్కర్ పోస్టులను భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం పట్ల రెండో ఏఎన్ఎంలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్‌లో కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు 20 శాతం వెయిటేజ్ ఇస్తామన్నారు. కానీ వాస్తవానికి 2018లో టిఎస్పిఎస్సి విడుదల చేసిన నోటిఫికేషన్ లో కాంట్రాక్టు బేసిక్ లో పనిచేసిన ఏ యస్ ఎం లకు 30 శాతం వెయిటేజీ ఇచ్చారు. నోటిఫికేషన్ విడుదల చేసిన ఐదు సంవత్సరాల తరువాత నియమకాలు చేపట్టారు. ఇన్నేండ్లుగా పని చేస్తున్న తమను రెగ్యూలర్ చేయాలని కోరుతున్నా వినకుండా.. కొత్తగా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం సరికాదని మండిపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జులై 26వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్ 2/23ను రద్దు చేయాని డిమాండ్ చేస్తున్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈవీఎంల తరలింపు పరిశీలిస్తున్న అధికారులు

మహారాష్ట్రకు ఈవీఎంల తరలింపు

- కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పర్యవేక్షించిన కలెక్టర్, అదనపు కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్‌లలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ శుక్రవారం మహారాష్ట్రకు తరలించారు. త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎలక్షన్ కమిషన్ సూచనలతో మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు ఈవీఎంలను పంపించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్వయంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ పి యాదిరెడ్డిలు ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. 238 బ్యాలెట్ యూనిట్లు, 238 కంట్రోల్ యూనిట్లు, 71 వీ.వీ ప్యాట్ లను నాందేడ్ నుండి హాజరైన అధికారులకు అప్పగించారు. గత ఎన్నికలలో వినియోగించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ప్రస్తుతం నాందేడ్‌కు తరలించగా, నిజామాబాద్ జిల్లాకు ఇటీవలే ఇతర ప్రాంతాల నుండి బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీ.వీ ప్యాట్లు కేటాయించారు. వీటి పనితీరుకు సంబంధించి ప్రాథమిక పరిశీలన కూడా పూర్తయ్యిందని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, సంతోష్ తదితరులు ఉన్నారు.

సెకండ్ ఏఎన్ఎంల అరెస్ట్

- చలో అసెంబ్లీకి తరలకుండా అడ్డగింత



పిట్లంలో ↑ నసురుల్లాబాద్ →



నవతెలంగాణ-పిట్లం/నసురుల్లాబాద్/గాంధారి

పదిహేను ఏండ్లుగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన పని చేస్తున్న తమను రెగ్యూలర్ చేయకుండా మల్టీవర్కర్స్ భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల రెండో ఏఎన్ఎంలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ నోటిఫికేషన్ రద్దు చేసి తమను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇవ్వగా.. ఎక్కడికక్కడ రెండో ఏఎన్ఎంలను పోలీసులు అరెస్ట్ చేశారు. పలువురిని ముందస్తు అరెస్టు చేయగా.. మరికొంత మందిని గృహనిర్బంధంలో ఉంచారు.

మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని ఎన్నోసార్లు ప్రభుత్వ అధికారులకు, మంత్రులకు విన్నవించిన ఎటువంటి హామీ రాలేదని వాపోయారు. కాగా ఇటీవల తెలంగాణ స్టేట్ మెడికల్ హెల్త్ సర్వీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ 1520 మల్టీపర్పస్ వర్కర్ పోస్టులను విడుదల చేసిరన్నారు. ఆ నోటిఫికేషన్‌లో కాంట్రాక్టు బేసిక్‌లో పనిచేసిన ఏఎన్ఎంలకు 20 శాతం వెయిటేజ్ ఇస్తామన్నారు. కానీ గతంలో 30 శాతం వెయిటేజీ ఇచ్చినట్టు తెలిపారు. పరీక్షలతో సంబంధం లేకుండా తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పిట్లంలో అరెస్టు అయిన వారిలో సుశీల , స్వప్న , చంద్రకళ , వసంత , అంజలి , స్వాతి తదితరులు పాల్గొన్నారు.

నసురుల్లాబాద్ : బాన్సువాడ డివిజన్ పరిధిలోని నసురుల్లాబాద్, బీర్కూర్ బాన్సువాడ, మండలల్లో వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జులై 26వ తేదీన విడుదల చేసిన నోటిఫికేషన్‌ను 2/23 ని రద్దుచేయాలని కోరుతూ శుక్రవారం చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తలపెట్టారు. ఈ సందర్భంగా బాన్సువాడ డివిజన్ వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లకుండా సెకండ్ ఏఎన్ ఎం లను అరెస్టు చేశారు.

గాంధారి : ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపులో అసెంబ్లీ ముట్టడికి తరలుతున్న రెండో ఏఎన్ఎంలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. వనిత, దేవిలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

వైన్స్‌ల ఏర్పాటుకు దరఖాస్తుల స్వీకరణ

- 18వ తేదీ వరకు గడువు.. 21న డ్రా
- అబ్కారీ శాఖ జిల్లా పర్యవేక్షకులు రవీంద్రరాజు

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

2023-25 నూతన మద్యం పాలసీకి ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించుటకు శుక్రవారం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా అబ్కారీ పర్యవేక్షకులు యస్.రవీంద్ర రాజు అన్నారు. గజిట్ నోటిఫికేషన్ విడుదల సందర్బంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని కామారెడ్డి, దోమకొండ, ఎల్లారెడ్డి , బాన్సువాడ , బిచ్కుంద అబ్కారీ స్టేషన్ పరిధిలో 49 మద్యం దుకాణాలకు గాను గౌడ కులం, ఎస్సి, ఎస్టీ లకు మద్యం దుకాణాల రిజర్వేషన్‌కు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్కీ డ్రా తీశారన్నారు. 14 మద్యం దుకాణాలు రిజర్వేషన్ పోగా మిగతా 35 దుకాణాలు జనరల్‌కు కేటాయించామని అన్నారు. ఇందుకోసం శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణకు కలెక్టరేట్‌లో స్టేషన్ వారీగా 5 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్టు తెలిపారు. దరఖాస్తులు నేరుగా సమర్పించాలని, పోస్టు ద్వారా , మెయిల్ ద్వారా స్వీకరించబడవని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా గాని, భాగస్వామ్యంగా గాని, సంస్థ గాని, రాష్ట్రంలోని ఎన్ని దుకాణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని రవీంద్ర రాజు తెలిపారు. దరఖాస్తు వెంట నాన్ రిఫండల్ రూ. 2 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలానా రూపంలో చెల్లించా లని తెలిపారు. ఆధార్, పాన్ కార్డు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచాలని అన్నారు.



మద్యం పాలసీ నోటిఫికేషన్ వివరాలు వెల్లడిస్తున్న రవీంద్రరాజు

21 సంవత్సరాల లోపు వ్యక్తులు అనర్హులని స్పష్టం చేశారు. ఈ నెల 21న సిరిసిల్ల రోడ్‌లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా తీయబడునని, విజేతలు అదే రోజు లేదా మరుసటి రోజు లైసెన్సు ఫీజులో ఆరవ వంతు డబ్బులు చెల్లించాలని, లేనిచో డిఫాల్టర్‌గా మిగిలిపోతారని అన్నారు.

జిల్లాలో 5 వేల జనాభా లోపు 7 దుకాణాలు, 5,001నుంచి 50 వేల జనాభా లోపు 33 దుకాణాలు, ఒక లక్ష నుంచి 5 లక్షల జనాభా లోపు 9 దుకాణాలున్నాయని అన్నారు. నూతన మద్యం దుకాణదారులకు నవంబర్ 30న స్టాక్ ఇవ్వనున్నట్టు తెలిపారు. డిసెంబర్ 1 నుంచి దుకాణాలను నడుపుకోవచ్చని రవీంద్ర రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్కారీ సి.ఐ. లు విజయ్ కుమార్, మధుసూదన్, సాజిద్ అహ్మద్, సుందర్ సింగ్, ఎస్ఐలు విక్రమ్ కుమార్, అభిషేక్, మమత, తేజస్విని పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై ప్రధాని పెదవి విప్పాలి

- బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలి : సీపీఐ(ఎం)



మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

నవతెలంగాణ-వర్ని(రుద్రూర్)

మణిపూర్, హర్యానా రాష్ట్రాల్లో జరుగుతున్న మత ఘర్షణలపై భారత ప్రధాని నరేంద్ర మోడీ నోరు మూసుకొని తమాషా చూడడం మానుకొని పెదవి విప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు డిమాండ్ చేశారు. శుక్రవారం రుద్రూర్ మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మత ఘర్షణలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని కుట్రలు చేస్తుందన్నారు. తెగల మధ్య, మతాల మధ్య చిచ్చుపెట్టి ప్రజల మాన ప్రాణాలతో చలగాటమాడటం దుర్మార్గమని మండిపడ్డారు. దేశంలో బీజేపీ కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని కోరారు. బీజేపీ మత ఉచ్చులో పడకుండా ప్రజలందరూ సమన్వయంతో ఉండాలని పిలుపునిచ్చారు. భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను, ఇళ్ళు కూలిపోయిన వారిని ఆదుకోవడానికి కేంద్రం నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేలు, ఇండ్లు ధ్వంసమైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ(ఎం) ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు గంగాధర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

చెస్ బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ షిప్‌కు 'ప్రతిభ' ఎంపిక

నవతెలంగాణ-పిట్లం

ఇటలీలో నిర్వహించనున్న చెస్ బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు మండల కేంద్రానికి చెందిన చెస్ బాక్సింగ్ క్రీడాకారిణి 'తక్కడ్‌పల్లి ప్రతిభ' ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 11వ జాతీయ చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ జూలై 31- ఆగస్టు 3 డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్‌లో నిర్వహించిన చెస్ బాక్సింగ్ 44 కిలోల విభాగంలో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొని మొదటి స్థానాన్ని సంపాదించి ఇటలీలో నిర్వహించనున్న ప్రపంచ ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐవీ రావు, అంతర్జాతీయ చెస్ బాక్సింగ్ ప్రపంచ ఛాంపియన్ అండ్ చదరంగం క్రీడాకారుడు పవన్‌ల మార్గదర్శనంలో వరుసగా రెండవసారి చెస్ బాక్సింగ్‌లో ప్రపంచ స్థాయి పోటీలకు ఎంపికవ్వడంతో చెస్ బాక్సింగ్ ప్రెసిడెంట్ మొంటు దాస్ అభినందించారన్నారు. చెస్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్‌కు స్పాన్సర్ షిప్ అందించిన మాజీ పీఎం పీవీ నరసింహారావు మనుమరాలు అజితా సురభికి కృతజ్ఞతలు తెలిపారు.



మెడల్‌తో ప్రతిభ

ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి

నవతెలంగాణ-కామారెడ్డి(తాడ్వాయి)

నేటి దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి అన్నారు. గురువారం కామారెడ్డి ఐ.డి.ఓ.సిలోని సమావేశ మందిరంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, సూపర్వైజర్లతో సమీక్షించారు. ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ 30 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు షుగర్, బి.పి చెక్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వా సుపత్రులల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని కోరారు. క్లిష్ట పరిస్థితులలో మాత్రమే (సి సెక్షన్) సిజేరియను చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. టి-హబ్‌ల పనితీరును సమీక్షిస్తూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రతి రోజు కనీసం 15 శాంపుల్స్ పంపేలా చూడాలన్నారు. మాతా, శిశు సంరక్షణ, సార్వత్రిక టీకాలు, టిబి, షుగర్ వంటి కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్‌సింగ్, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మను చౌదరి

నగరంలో కత్తిపోట్ల కలకలం

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

నిజామాబాద్ నగరంలో కత్తిపోట్లు కలకలం రేపాయి. నిజామాబాద్ రూరల్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ కాలనీలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఘటనపై ఎస్సై మహేష్ వివరాలు వెల్లడించారు. షేక్ హుస్సేన్, షేక్ అక్బర్, అబ్దుల్, సద్దాం, ఇతరులు హౌసింగ్ బోర్డు కాలనీకి వచ్చి సద్దాం.. అమీర్‌ఖాన్‌కు ఫోన్ చేసి తనను కొడుతున్నారు.. తొందరగా రండి అని చెప్పగా అమీరఖాన్‌తో పాటు అతని స్నేహితులు షేక్ నవీద్, ముగ్గురితో కలిసి వెళ్లాడు. ఏమైందని అడుగుతుండగా షేక్ హుస్సేన్, అక్బర్ కలిసి పాత కక్షలు మనసులో పెట్టుకొని అమీర్‌ఖాన్, షేక్ నవీద్‌లకు కత్తులతో పొడవగా వారికి తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అమీర్ ఖాన్ బావ అయినటువంటి షైక్ మోబిన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.



గాయపడ్డ అమీర్‌ఖాన్

కండ్లుండి చూడలేని ప్రభుత్వం

- జీపీ కార్మికుల ఆవేదన..
- 30వ రోజుకు సమ్మె
- కండ్లకు గంతలతో నిరసన

నవతెలంగాణ-విలేకరుల బృందం

గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె శుక్రవారం నాటికి 30వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కార్మికులు పలుచోట్ల వినూత్న రీతుల్లో నిరసనలు వ్యక్తం చేశారు. కండ్లుండి చూడలేని ప్రభుత్వం, పాలకులు అని ఎద్దేవ చేస్తూ కండ్లకు గంతలతో నిరసన చేపట్టారు.





కోటగిరిలో కండ్లకు గంతలు కట్టుకొని నినాదాలు చేస్తున్న జీపీ కార్మికులు.. జుక్కల్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ

బోధన్ : మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నెల రోజుల పాటు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కళ్లకు గుంతలతో నిరసన చేపట్టారు. ఏళ్ల తరబడి నామమాత్రపు వేతనాలతో పని చేస్తున్న పంచాయతీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని నాయకులు మండిపడ్డారు. నెల రోజులుగా సమ్మెలో ఉండడంతో గ్రామాల్లో పారిశుధ్యం అస్త వ్యస్తంగా మారిందని కనీసం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికుల డిమాండ్లు పరిష్కరిం చాలని డిమాండ్ చేశారు. నిరసనలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు శంకర్‌గౌడ్, సీనియర్ నాయకులు సాగర్, మండల అధ్యక్షులు రేఖ, బాలయ్య, గంగాధర్, గౌతమ్, సతీష్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎడపల్లి : మండల కేంద్రంలోని ధర్నాచౌక్‌లో గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, సిబ్బంది చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. సమ్మెలో జేఏసీ జిల్లా చైర్మన్ జంగం గంగాధర్, కో కన్వీనర్ గంగరాజు, పాండు, కుంట సంతోష్, బిల్ కలెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : గ్రామపంచాయతీ కార్మికులు కండ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కారోబార్లు హనుమాండ్లు, సుధాకర్, సాయగౌడ్, రవి, సాయిలు, గౌతం, శంకర్, కార్మికులు పోశెట్టి, మక్కవ్వ, సాయవ్వ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ :మండలంలోని జీపీ కార్మికులు సీఐటీయూ నాయకుడు సురేష్ గొండ ఆధ్వర్యంలో బసవేశ్వర చౌక్ వద్ద రస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు వీరయ్య, జాఫర్ ఖాన్, విఠల్ గౌడ్, జ్ఞానేశ్వర్, పండరి, సంజు, అశోక్, మారుతీ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు భోజనం అందజేత

రెంజల్ : మండల పరిషత్ కార్యాలయం ఎదుట తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సమ్మె చేపట్టిన పారిశుధ్య కార్మికులకు బీజేపీ రెంజల్ మండల శాఖ ఆధ్వర్యంలో సంఘీభావం తెలియజేసి భోజనం అందజేశారు. కార్యక్రమంలో చుక్క రాజు గౌడ్, కటికల శ్రీను, వడ్డెన్న, అమ్రాద్ వెంకటి, పోచయ్య, సగ్గు రవి, అన్నం పోశెట్టి పాల్గొన్నారు.



చందూర్‌లో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

కార్మికులు ఐక్యంగా పోరాడాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపకులు కామాల ఐలయ్య ఆదేశాల మేరకు శనివారం కార్మికుల జెండాను ప్రతి గ్రామంలో ఎగురవేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్‌ఆర్‌కేఎస్ ఎల్లారెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మార్లు సాయిబాబు, అధ్యక్షులు ధ్యానమైన శ్యాం, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

కలెక్టర్‌కు సన్మానం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్ సర్పంచ్, పాలక వర్గం, గ్రామపెద్దలు గురువారం రాత్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్‌కు పుష్పగుచ్చం అందించి శాలువా కప్పి సన్మానించినట్టు సర్పంచ్ సత్య నారాయణ తెలిపారు. గ్రామపంచాయతీ సమీపంలోని ప్రభుత్వ భూమిని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి పశువుల కొట్టం వేశారు. కాగా కలెక్టర్ ఆదేశాల మేరకు కబ్జాకు గురైన భూమిని ఎమ్మార్వో ఆధ్వర్యంలో స్వాధీనం చేసుకొని బోర్డును ఏర్పాటు చేశారు. సమస్య పరిష్కరించినందుకు గానూ కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపి పూల బోకే అందజేసి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రం సంతోష్, రమేష్, బెస్త సంతోష్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు బెస్త సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు

రేపు జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఈనెల 6న నాలుగవ జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ -2023 ను నిర్వహించనున్నట్లు నిజామాబాద్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంగాస్తాన్ ఫేస్ -2 లోగల రామకృష్ణ సేవ సమితిలో తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ సహకారంతో ఈ పోటీలు నిర్వహించనున్నామని పేర్కొన్నారు. వయసు 9 నుంచి 14, 14 నుంచి 18 సంవత్సరాలు, 18 నుంచి 28 సంవత్సరాలు వయసు కలిగిన వారు అర్హులని తెలిపారు. ఇతర వివరాలకు యోగ జిల్లా అధ్యక్షులు రామచందర్ 9398504054, సంగీత జాయింట్ సెక్రెటరీ 9848420803 నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

కండ్ల కలకపై అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాధులు, కండ్ల కలక పైన ఎరుకలవాడలోని అంగన్వాడి సెంటర్లలో గురువారం అవగాహన కల్పించారు. ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ వైద్య నిపుణులు డాక్టర్ కె.లక్మణ్ రావు మాట్లాడుతూ.. వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డీహైడ్రేషన్, వాంతులు వంటి వ్యాధులు వ్యాపించవచ్చని, ముందు జాగ్రత్తలు తీసుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు, వారి తల్లులకు ఆయుష్ కర దీపికలను అందజేశారు. కండ్ల కలుక పైన వారి కి అవగాహన కల్పించారు. ముందస్తు హెూమియో మందులు పిల్లలకు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బి.పుష్పలత, ఆశ వర్కర్లు ఆర్.స్వర్ణలత, జీ.స్వరుప తదితరులు పాల్గొన్నారు.

వేధింపులకు పాల్పడితే ఉద్యమం తప్పదు

- మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

అధికారులు వేధింపులకు పాల్పడితే ఉద్యమం తప్పదని మధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మడిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో డీఈఓ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ.. కొత్త మెనూ అమలు పేరుతో, ఉదయం పూట రాగి జావా అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులపై హెడ్మాస్టర్ల వేధింపులకు గురి చేస్తున్నారని, అధికారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ అమలు కోసం బడ్జెట్ కేటాయించకుండా, స్లాబ్ రేటు పెంచకుండా



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఏ విధంగా అమలు చేయాలని ప్రశ్నించారు. కొత్త బడ్జెట్ వచ్చేవరకు పాత పద్ధతుల్లోనే వంట చేస్తామని అన్నారు, రాగి జావా వండడానికి ఏ ప్రాతిపదికన బిల్లులు చెల్లిస్తారో జిల్లా విద్యాశాఖ అధికారులు తెలియజేయాలని, అందుకు అనుగుణంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులతో అధికారులతో కలిపి ఉమ్మడి సమావేశం నిర్వహించాలని అన్నారు. ఇప్పటికే ఎనిమిది నెలల నుండి 8 కోట్ల బిల్లులు రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. 9 10 తరగతుల పెండింగ్ గుడ్ల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు చెల్లిస్తానన్న గౌరవ వేతనం 3000 రూపాయలు ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, యూనిఫామ్‌లు ఇవ్వాలని, కొత్త వంట సామాన్లు, వంట షెడ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే తిరిగి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి వర్కింగ్ ప్రెసిడెంట్ కొండగంగాధర్, నాయకులు సురేందర్ రెడ్డి, శిరీష, సుమలత, శేఖర్, తుకారాం, మహమూద, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం


సన్మానం చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

నవతెలంగాణ-నవీపేట్

నూతనంగా తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ధన్వల్‌కు రెవెన్యూ సిబ్బంది శాలువతో సన్మానించి శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ తాహసిల్దార్‌గా పనిచేసిన ధన్వల్ నవీపేట్ తాహసిల్దార్‌గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

నేడు కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కంఠేశ్వర్

జిల్లా న్యాయసేవాధికార సంస్థ, శ్రీ చెశ్మ ఆప్టికల్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయసేవ సదన్ లో శనివారం కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించి ప్రధానోన్యాసం చేయనున్నారని వివరించారు. కంటి వైద్యులు మనోజ్ కుమార్ కంటి వైద్య పరీక్షలు చేయనున్నారు. న్యాయవాదులు, న్యాయ సిబ్బంది, కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఉదయం పదిగంటలకు శిబిరం ప్రారంభమవుతుందని ఆమె తెలిపారు.

సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు సత్యనారాయణ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్‌వాయి మండల సర్పంచులఫోరం అధ్యక్షులు లోలం సత్యనారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం మల్లాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, యువకులు జన్మదిన వేడుకల్లో పాల్గొని కెక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.


కేక్ కట్‌చేస్తున్న నాయకులు

విగ్రహదాతకు ఘన సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


విగ్రహదాతను సన్మానించిన ప్రజాప్రతినిధులు

సత్యహరి చంద్రుడు కాటికాపరి విగ్రహాన్ని, ఐదు బెంచీలను మండలంలోని సుద్దపల్లి గ్రామంలోని వైకుంఠ ధామంకు అందజేసిన డిచ్ పల్లి మాజీ ఎంపీపీ, దాత కంచెట్టి గంగాధర్‌కు శుక్రవారం సర్పంచ్ పానుగంటి రూపా సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పానుగంటి మాట్లాడుతూ వైకుంఠ దామంలో సత్యహరి చంద్రుడు కాటికాపరి విగ్రహాన్ని, ఐదు బెంచీలు అందజేయడం అభినందనీయమన్నారు. విగ్రహ దాత చేతుల మీద ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఎంబడి సంతోషం, విగ్రహ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు రెడ్డి నరహరి, సొసైటీ వైస్ చైర్మన్ గంగారం, సాయిలు, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

డాక్టర్ లలిత

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

పాతనీరు కొత్త నీరు కలవడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఆయుర్వేదిక్ డాక్టర్ లలిత శుక్రవారం అన్నారు. మండలంలోని మాదాపూర్ గ్రామంలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల పడకల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత మాట్లాడుతూ.. ఆయుర్వేద వైద్యం పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. దోమలు కుట్టకుండా తగు నివారణ చర్యలు గ్రామపంచాయతీ సిబ్బంది చేపట్టాలని సూచించారు. వర్షాలు పడడంవల్ల పాత నీరు కొత్తనీరు కలవడం వల్ల వచ్చే వ్యాధుల పట్ల జాగ్రత్త వహించి డయేరియా కలరా జాండీస్ వంటి వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయుష్ విభాగం యొక్క కరదీపికలను ఆవిష్కరించారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఒక్కరిని పరీక్షించి ఉచితంగా ఆయుర్వేద మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కందుల లింగన్న, ఉపసర్పంచ్ ఆశమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఆయుష సిబ్బంది వరలక్ష్మి, గౌతంరాజు, ఫార్మసిస్టులు, ఎస్ఎన్ఓ మహేందర్, ఏఎన్ఎం భానుబి, ఆశ వర్కర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్, ఆర్టీసీ చైర్మన్ చిత్రపటాలకు పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కేసీఆర్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు ఎంపిపి కుంచాల విమల రాజు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు శుక్రవారం పాలాభిషేకం చేశారు. సీఎం కేసీఆర్ రైతులకు రుణమాఫీ చేస్తానని ప్రకటించడంతో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద సీఎం కేసీఆర్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు మండల కోఆప్షన్ నెంబర్ బుల్లెట్ అక్బర్ ఖాన్ టిఆర్ఎస్ కార్యకర్తలు రైతులు దళితులు పాల్గొన్నారు.

పశువులకు నట్టల నివారణ మందులు పంపిణీ


ఆవులకు నట్టల నివారణ మందు వేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో పశువులకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం మండల పశువైద్యులు డా. కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. రైతులు తమ పశువులకు నట్టల నివారణ మందులను వేయించాలని తెలిపారు. కొత్త గడ్డి తినడం వల్ల, కుంటల్లో నిలువ ఉన్న నీటిని తాగడం వల్ల పశువుల దొబ్బకు నట్టలు చేరుతాయని దాని నుంచి రక్షించడం కోసం ముందు జాగ్రత్తగా నట్టాల నివారణ మందులను వేయించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దారం ప్రవీణ్, పశువైద్య సిబ్బంది విఎల్ఓ టి. వినీత, జేవిఓ గంగజమున, విప పాషా, ఆఫీస్ సబార్డినేట్స్ శ్రీనివాస్, సజ్జత్, గోపాల మిత్రులు బేగ్, దిలీప్ పాల్గొన్నారు.

తల్లిపాలు అమృతంతో సమానం

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/సిరికొండ/ నిజామాబాద్‌సిటీ/మోపాల్

తల్లిపాలు అమృతంతో సమానమని, తమ పిల్లలకు పాలిచ్చే విషయంలో తల్లులు సిగ్గు పడాల్సిన అవసరం లేదని గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ టీచర్లు అవగాహన కల్పించారు. మండలంలోని కోనాపూర్ లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లిపాలు చాలా విశిష్టమైనవని, బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, లావణ్య, ఆశా కార్యకర్తలు సుమలత, వనజ, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామ రైతు వేదికలో శుక్రవారం ఐసీడీఎస్ భీంగల్ ప్రాజెక్ట్ సీడీపీవో ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఉమెన్స్ కమిషనర్ మెంబర్ సుధం లక్ష్మీ, ప్రాజెక్ట్ డైరెక్టర్ రసూల్‌బి, ఐసిడిఎస్ సిడిపిఓ సుధారాణి, ఎసిడిపీవో స్వర్ణలత, ఏసీడీపీవో జ్ఞానేశ్వరి, ఐసిడిఎస్ అధికారి ప్రియదర్శిని, విజయరాణి, ఆండాలు, రమాదేవి, ఉషారాణి, నాగరాణి, శారదా, సవిత, నాగలక్ష్మి, పోషణ అభియాన్ ప్రశాంత్, ఏఎన్ఎమ్ వనజ ఆరు మండలాల సూపర్‌వైజర్లు, తల్లులు పోషణ గురించి వివరించారు. ముర్రుపాల ప్రాముఖ్యతను గురించి వివరించారు.

నిజామాబాద్‌సిటీ: తల్లిపాలు బిడ్డకు తల్లికి చాలా శ్రేయస్కరయని సిడిపిఓ అధికారి సౌందర్య అన్నారు. నగరంలోని వినాయక్ నగర్‌లో హెల్త్ డిపార్ట్మెంట్, మెప్మా వారి సహకారంతో తల్లిపాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సౌందర్య మాట్లాడుతూ ముగ్గురు డిపార్ట్మెంట్ కోఆర్డినేషన్‌తో వర్క్ చేసుకోవడం, తల్లిపాలపైన గ్రౌండ్ లెవెల్ స్టాఫ్‌తో జాయింట్‌గా హౌస్ విజిట్స్ చేయాలని అన్నారు. మీటింగ్‌లో తల్లిపాల ప్రాముఖ్యత గురించి అది తీసుకోకపోవడం వల్ల పిల్లలకు, తల్లులకు జరిగే నష్టం గురించి వివరించారని అన్నారు. ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాలలోపు పిల్లలు లక్ష మంది డయేరియా, నిమోనియాతో చనిపోతున్నారని, ఏడు వేల మంది తల్లులు బ్రెస్ట్ క్యాన్సర్‌తో చనిపోతున్నారని అన్నారు. అందుకే ముర్రుపాలు తీసుకోవడం ద్వారా కేవలం పిల్లలకు మాత్రమే కాదు.. తల్లుల్లో కూడా చాలా రోగాలు రాకుండా చేయగలమని తెలిపారు. కార్యక్రమంలో అర్బన్‌కు సంబంధించిన ఏడు పీహెచ్సీల మెడికల్ ఆఫీసర్లు, ముదక్‌పల్లి మెడికల్ ఆఫీసర్, ఐసిడిఎస్ సీవోస్, సిడిపిఓలు, సూపర్వైజర్స్ పాల్గొన్నారు.


మోపాల్ : మాట్లాడుతున్న సర్పంచ్

మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ తండాలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ శ్రావణ్ హాజరయ్యారు. శ్రవణ్ మాట్లాడుతూ.. తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు అందించడం ఎంతో శ్రేయస్కరమని ఆయన అన్నారు. నెలలు నిండిన గర్భిణీ స్త్రీలు కచ్చితంగా ప్రభుత్వాస్పత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని డబ్బులను వృధా చేసుకోవద్దని కెసిఆర్ కిట్ లాంటి ప్రయోజనాలను పొందాలని ఆయన కోరారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీదేవి అంగన్వాడి టీచర్ సుజాత, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్లేస్మెంట్ సాధించిన విద్యార్థులకు అభినందన


పేస్మెంట్ సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అమృతలత

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

స్థానిక విజయ్ ఫార్మసీ కళాశాలలో అన్నోర ఫార్మా ప్రైవేట్ సంస్థ ఆధ్వర్యంలో క్యాంపస్ ప్లేసెమెంట్ శుక్రవారం నిర్వహించారు. ఇందులో ఎంపికైన ఫార్మసీ, డిప్లొమా చదివిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రెటరీ డాక్టర్ అమృత లత మాట్లాడుతూ.. ఫార్మసీ రంగంలో ఉన్న వివిధ ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని కోరుకుంటూ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డాక్టర్ గణేష్, విజయ్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్, ప్లేసిమెంట్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆర్మూర్


పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పొద్దుటూరి వినయ్ రెడ్డి ఈనెల 7న తిరుపతిలో జరిగే జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిజెపి పార్టీ బీసీల అభివృద్ధికి కట్టుబడి ఉందని, తిరుపతిలో జరిగే బీసీ సభకు పూర్తి మద్దతు తెలుపుతూ పోస్టర్లు విడుదల చేసినట్టు తెలిపారు. దళిత బంధులాగే బీసీ బంధు ఇవ్వాలని, ఇంజనీరింగ్ చదివి మెడిసిన్ చదివే బీసీ విద్యార్థులకు ఎస్సీ, ఎస్టీ లాగే ర్యాంకింగ్‌తో సంబంధం లేకుండా పూర్తి ఫీజు రియంబర్స్మెంట్ బీసీ విద్యార్థులకు ఇవ్వాలని అన్నారు. బీసీ కులాలకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని కేవలం కొన్ని కులాలకే కాకుండా బీసీలో ఉన్న 140 పైగా కులాలు ఉన్నాయని అన్నారు. అన్ని కులాలకు లక్ష రూపాయలు కాకుండా 10లక్షల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు,ద్యాగా శేఖర్ బీసీ విద్యార్థి జిల్లా జనరల్ సెక్రటరీ,, నరేష్, అనిల్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

మూడు లక్షల ఎల్వోసీ అందజేత

నవతెలంగాణ-వేల్పూర్


ఎల్ఓసీ అందజేస్తున్న మంత్రి వేముల

మండల కేంద్రానికి చెందిన సమతకు మెరుగైన చికిత్స కొరకు 3 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయించి కాపీని మంత్రి కుటుంబ సభ్యులకు గురువారం హైదరాబాద్‌లో అందజేశారు. అనారోగ్యానికి గురై నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న విషయం స్థానిక ప్రజాప్రతినిధులు ద్వారా మంత్రి దృష్టికి తీసుకురాగా చికిత్సకోసం డబ్బులు మంజూరు చేయించారు.

పాఠశాలలో సదుపాయాలను సమకూర్చడం అభినందనీయం

- జెడ్పి చైర్మన్ విఠల్ రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రభుత్వ పాఠశాలకు సదుపాయాలను సమకూర్చడం అభినందనీయమని నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు అన్నారు. శుక్రవారం ఇందల్ వాయి మండలంలోని గౌరారంలోని యుపిఎస్ పాఠశాలకు గ్రామ వాస్తవ్యులు ఏనుగు సురేందర్ రెడ్డి సన్మాన మహెూత్సవం, అందజేసిన డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్, జిల్లా యువ నాయకులు, ధర్పల్లి జడ్పిటిసి బాజి రెడ్డి జగన్ మోహన్ పాల్గొని మాట్లాడారు. గౌరారం వాస్తవ్యులు సురేందర్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో



జగన్‌ను, జడ్పీచైర్మన్‌ను సన్మానించిన ప్రజాప్రతినిధులు

చదివి జన్మదినం సందర్భంగా పాఠశాలకు డిజిటల్ తరగతులను నిర్వహించేందుకు కావలసిన సదుపాయాలను సమకూర్చడం అభినందనీయమన్నారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు సైతం ప్రభుత్వ పాఠశాలలోనే విద్యనుభ్యసించారని తెలిపారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేస్తుందని మధ్యాహ్న భోజనంతోపాటు రాగి జావా కూడా విద్యార్థులకు అందజేస్తుందన్నారు. ఉత్తమమైన అధ్యాపకులతో విద్యా బోధన చేస్తుందని తెలిపారు. గ్రామస్తులు తమ పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోవు రోజుల్లో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశం ఉందన్నారు. పలువురు వక్తలు సురేందర్ రెడ్డిని అభినందించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి లక్ష్మి గోపి, నల్లవెల్లి సర్పంచ్ విజయలక్ష్మి లక్ష్మారెడ్డి తోపాటు అధ్యాపకులు ఎస్ఎంసి కమిటీ చైర్మన్, గ్రామస్తులు, విద్యార్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెూమ్ సీడ్ మొక్కలు పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలకేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో హరిత హారంలో భాగంగా హెూమ్ సీడ్ మొక్కలను సర్పంచ్, ఉపసర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటివద్ద ఐదు మొక్కలు నాటి సంరక్షించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో , ఎంపీటీసీ-1 గంగా రెడ్డి , మండల కోప్షన్ అక్బర్ ఖాన్ , మహిళా సంఘాల కార్యకర్తలు, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులకు హెల్త్ కిట్ల పంపిణీ

నవతెలంగాణ-ఏర్గట్ల


హెల్త్‌కిట్లు పంపిణీ చేసిన రెడ్‌క్రాస్ సభ్యులు

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో హెల్త్ కిట్లను రెడ్ క్రాస్ చైర్మన్ బుస్సు ఆంజనేయులు శుక్రవారం విద్యార్థులకు అందజేశారు. ప్రతి ఒక్కరు పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు సమాజ సేవను అలవాటు చేయాలని అన్నారు. అనంతరం రక్తం అవసరం దాని విలువ గురించి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, మండల రెడ్ క్రాస్ అధ్యక్షులు పెద్దకాపుల శ్రీనివాస్ రెడ్డి, రెడ్ క్రాస్ ఆర్మూర్ డివిజన్ వైస్ చైర్మన్ కామని శివకుమార్, పాఠశాల ఎస్.ఓ సంధ్యారాణి, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

మురికి మార్గమెటు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ నగరం అభివృద్ధి చెందుతున్న సందర్భంలో మురికి నీరు వెళ్లడానికి డ్రైనేజీ కొరకు ప్రత్యేకంగా మురికి కాలువలను నిర్మించలేదు. కానీ మురికి నీరు వెళ్లడానికి కల్వర్టులపైన భారీ కేడ్లను ఏర్పాటు చేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ అందాలను చూసి నగర ప్రజలు మురిపెం కోసం కాకుండా మురికి నీటిని ఎక్కడ ఆగకుండా సులువుగా వెళ్లే విధంగా మురికి కాలువలను నిర్మించాలని అంటున్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-ఆర్మూర్


అమ్దాపూర్‌లో సీమంతాలు చేస్తున్న టీచర్లు

మండలం లోని అమ్దాపూర్, అంకాపూర్ గ్రామ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిప్రీ సెక్టార్ సూపర్వైజర్ వెంకటరమణమ్మ ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ.. బిడ్డ పుట్టగానే ముర్రుపాలు పట్టించాలని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు పట్టాలని ,7నెల నుండి అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. సామూహిక సీమంతాలు సైతం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ అజీజా బేగం, గ్రామ పంచాయతీ సెక్రెటరీ హారిక, ఏఎన్ఎం. అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పి ప్రీ సెక్టార్ సూపర్వైజర్ వెంకట రమణమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు సైతం నిర్వహించినారు.

నర్సరీకి ఫెన్సింగ్ చేయాలి

- చెరువుగట్లకు ఖర్జూర ఈత మొక్కలు నాటాలి
- డీఆర్‌డీఓ చందర్ నాయక్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఉపాధి హామీ ద్వారా కొనసాగుతున్న నర్సరీలకు ఫెన్సింగ్ చేయించాలని, గ్రామాలలోని చెరువు కట్టలపై ఖర్జూర ఈత మొక్కలు నాటాలని డిఆర్డిఓ పిడి చందర్ నాయక్ శుక్రవారం అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకెపి సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఆర్డిఓ పిడి చందర్‌నాయక్ హాజరై మాట్లాడారు. మండలంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలని పేర్కొన్నారు. సిటీకి వెళ్లిన వారి పేర్లను తొలగించాలని సూచించారు. ప్రతి గ్రామంలో హార్టికల్చర్ ద్వారా మామిడి మొక్కలు పండ్ల మొక్కలు పెంచుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఐకెపి సిబ్బంది బ్యాంకు టార్గెట్ ప్రకారం ప్రతి సభ్యురాలికి రుణం అందించి అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు. ప్రతి కుటుంబంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి గ్రామంలో ఫుడ్ ప్రాసెసింగ్ ఏర్పాటు చేసే విధంగా సభ్యులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నటరాజ్ ఎంపీ ఓ యాసుఫ్ ఖాన్, ఏపిఎం రవీందర్ రెడ్డి, ఏపీఓ రవి, టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకెపిసిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

- మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్

నవతెలంగాణ-ఏర్గట్ల

కొత్తగా పట్టాదారు పాస్ బుక్ పుస్తకాలు పొందిన 18 నుండి 59 సంవత్సరాలుగల రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అబ్దుల్ మాలిక్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం రైతు దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి అప్లై చేసుకోవాలని సూచించారు.

హాజరు పట్టికను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మున్సిపల్ కార్మికుల హాజరు పట్టికను ఉదయం మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రత పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, పట్టణ పరిధిలో పరిస్థితి లోపించకుండా చూడాలని ప్రతి వీధిలోని చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని రోడ్డుపై నీరు నీల్వకుండా చూడాలని కార్మికులకు సూచించారు. అదేవిధంగా పట్టణంలోని వ్యాపారులు ప్రజలు చెత్తను రోడ్డుపై ఇష్టానుసారంగా వేయకుండా చెప్తే వాహనంలో వేయాలని రోడ్లపై వేసేవారికి జరిమానాలు విధిస్తామని తెలిపారు.

కుక్కల దాడిలో 40 గొర్రెలు, మేకల మృత్యువాత

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గ్రామానికి చెందిన కురుమే గంగాధర్‌కు చెందిన 40 గొర్రెలు, మేకలు మృతి కుక్కల దాడిలో మృత్యువాత చెందాయని బాధితుడు కంటతడి పెట్టాడు. తనను ఆర్థికంగా ఆదుకోవాలని పేర్కొన్నారు.



మృత్యువాతపడిన జీవాలు

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

- **మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి**

నవతెలంగాణ-బోధన్/రెంజల్

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలో ఆయన కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని తెలంగాణ ప్రభుత్వం విస్మరించిందని కావున ప్రజలకు ఉత్తమ పాలన అందించడానికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. అలాగే పార్టీని గెలిపించడానికి ప్రతి కార్యకర్త, నాయకులు కృషి చేయాలని సూచించారు. అనంతరం నాయకులు ఆయనను గజమాలతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు అల్లె రమేష్, బిహారి హనుమండ్లు, ఇల్తెపు రమేష్, రాహుల లక్ష్మణ్, బుద్దె లక్ష్మణ్, ఖాజాపూర్ అశోక్, సాలూర క్యాంప్ సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ చీల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



బోధన్ : మాజీ మంత్రిని సన్మానిస్తున్న నాయకులు

రైతుల దీక్షకు సంఘీభావం తెలియజేసిన మాజీ మంత్రి..

రెంజల్ : రెంజల్ గాంధీ విగ్రహం ఎదుట నిర్వహిస్తున్న రైతుల రిలే దీక్షలో మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డి పాల్గొని రైతులకు సంఘీభావం తెలియజేశారు. గత కొన్ని సంవత్సరాలుగా రైతులు పడుతున్న ఇబ్బందులను గురించి ఆయనకు తెలియజేశారు. 38వ రోజు దీక్ష కార్యక్రమంలో ఎస్సీ మాదిగ సంఘం ఆధ్వర్యంలో దీక్షలో కూర్చున్నారు. డప్పు వాయిద్యాలతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా పి.సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ పార్టీ అధికారంలోకి వచ్చినట్లయితే మొట్టమొదటగా రెంజల్ మండల కేంద్రంలోని రోడ్ల మరమ్మతులను చేపడతామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ నాగభూషణంరెడ్డి, గంగాగౌడ్, సాయిబాబాగౌడ్, కురుమే శ్రీనివాస్, తిరుపతి బుజ్జి, చుక్క రాజుగౌడ్, హైమద్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

పల్లెపల్లెకూ కాంగ్రెస్.. గడప గడపకూ మదన్ మోహన్



కార్యక్రమంలో మదన్‌మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డిపేట్ మండలం బెజుగుం చెరువు తండా, పల్లెబొగుడు తండా, ఎర్రకుంట తండా గ్రామాలలో టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ పల్లెపల్లెకూ కాంగ్రెస్.. గడపగడపకూ మదన్ మోహన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మదన్ మోహన్ గ్రామస్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరిచే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

బోధన్ తహసీల్దార్‌గా గంగాధర్



నవతెలంగాణ-బోధన్ టౌన్

బోధన్ తహసీల్దార్‌గా గంగాధర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. బాన్సువాడ తహసీల్దార్‌గా పని చేసిన గంగాధర్ బోధన్‌కు బదిలీ అయ్యారు.

మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఈవో



డిప్యూటీ సీఈవోకు సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండల పరిషత్ కార్యాలయాన్ని డిప్యూటీ సీఈవో డి.వరదరాజన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఆయన మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా ఎంపీపీ రజిని కిషోర్, ఎంపీడీవో శంకర్ శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎంపీఓ గౌసుద్దీన్, పీఆర్ ఏఈ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా అధికార ప్రతినిధిగా చెన్న కరణ్‌రెడ్డి

నవతెలంగాణ-రెంజల్

బీజేపీ నిజామాబాద్ జిల్లా సంస్థగత నిర్మాణంలో భాగంగా మండలంలోని కూనేపల్లి గ్రామానికి చెందిన చిన్న కరణ్‌రెడ్డిని జిల్లా అధికార ప్రతినిధిగా నియమించినట్టు బీజేపీ జిల్లా అధ్యక్షులు బస్వాపురం లక్ష్మీ నరసయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

లయన్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-పిట్లం

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు క్లబ్ అధ్యక్షులు ఎస్వీ కిషన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్త్ సెంటర్ ఆప్తలమిక్ అసిస్టెంట్ హరికిషన్ రావు 65 మంది వృద్ధులకు నిర్వహించిన పరీక్షలలో 10 మందికి మోతిబిందు గుర్తించి బోధన్ కంటి ఆసుపత్రికి రెఫర్ చేయగా, ఇద్దరికి నల్ల పాప మీద తెల్ల పాపను గుర్తించి హైదరాబాద్ సరోజినీ దేవి హాస్పిటల్‌కు రెఫర్ చేశారన్నారు. 14 మందికి దృష్టిలోపం ఉన్నందున వారిని కంటి అద్దాలకు పంపించామని తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ కోశాధికారి కాశిరెడ్డి, డాక్టర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



శిబిరంలో పాల్గొన్న పలువురు

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-జుక్కల్

మండల కేంద్రంలోని ఒకటవ వార్డులో బీఆర్ఎస్ మండలస్థాయి ప్రజాప్రతినిధులు శుక్రవారం ఎస్ఆర్ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించినట్టు వార్డు మెంబర్ అంజవ్వ తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు, సీనియర్ నాయకుడు నీలుపటేల్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో దాదాపుగా అన్ని వార్డులలోని కాలనీలలో సీసీ రోడ్డు, మురికి కాలువలు నిర్మించామని, పెండింగ్ పనులను పూర్తిచేసి ప్రజా సమస్యలను ఎమ్మెల్యే హన్మంత్ షిండే సహకారంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉమాకాంత్, వార్డుసభ్యులు, బీఆర్ఎస్ నాయకుడు నీలుపటేల్, యువకులు సంతోష్, ప్రవీణ్, రషీద్, జావిద్, మోషిన్, సాజీద్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో బస్వాపూర్ గ్రామ కోఆపరేటివ్ బ్యాంకు నుండి బదిలీపై పెద్దమల్లారెడ్డి కోపరేటివ్ బ్యాంకు మేనేజర్‌గా వచ్చిన రాజిరెడ్డిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ రాజా గౌడ్, ఉపాధ్యక్షులు విట్టల్, పాలకవర్గ సభ్యులు బాగారెడ్డి, కిష్టయ్య, బాబు, మైపాల్, రాములు, బాగయ్య, సొసైటీ సీఈఓ మోహన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ బ్యాంకు మేనేజర్‌గా సునీత

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని కో-ఆపరేటివ్ బ్యాంకు మేనేజర్‌గా సునీత శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇంతకు ముందు మేనేజర్‌గా పనిచేసిన శాంతాదేవి రాజంపేట్ మండల కేంద్రానికి బదిలీ కాగా ఆమె స్థానంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో పనిచేసిన సునీతను బ్యాంకు మేనేజర్‌గా ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు.



బాధ్యతలు చేపట్టిన మేనేజర్

వికలాంగులకు బస్‌పాస్ అందించిన సర్పంచ్

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో సర్పంచ్ చింతం నాగయ్య శుక్రవారం వికలాంగులకు ఉచితంగా బస్ పాస్‌లను అందించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆర్టీసీ కల్పిస్తున్న రాయితీ పాసులపై, స్కూల్ పిల్లలకు అందించే ఉచిత పాసులపై ఆయన అవగాహన కల్పించారు. ప్రయాణికులు ఆటోలలో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని సూచించారు. పెళ్లిళ్లకు, శుభకార్యాలకు అద్దె ప్రతిపాదికన ప్రభుత్వం బస్సు సౌకర్యం కల్పిస్తుందని కావున ఆర్టీసీ అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్టీసి కండక్టర్ మధు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని వీరన్న గుట్ట తాండ గ్రామాభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని, ఈ గ్రామానికి ప్రత్యేక నిధులను కేటాయించాలని సర్పంచ్ గణేష్ నాయక్ బోధన్ శాసనసభ్యులు షకీల్ ఆమీర్‌ను హైదరాబాదులోని తన నివాసంలో శుక్రవారం కలిశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు గిరిదావార్ గంగారెడ్డి, ఎస్కె లతీఫ్ తదితరులున్నారు.



ఎమ్మెల్యేను కలిసిన గ్రామస్తులు

షరతుల్లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

- **ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి**

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎలాంటి షరతుల్లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి తెలిపారు. స్థానిక ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇది వచ్చే ఎన్నికలలో రైతులను మభ్య పెట్టాలని ఉద్దేశంతో ఎన్నికల స్టంట్‌లో భాగంగా జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో భయపడి ముందుగానే ఈ ప్రకటన చేయడం తెలంగాణ సమాజానికి అందరికీ అర్థమవుతుందని అన్నారు. 2018 వరకు కటాఫ్ డేటు ఉన్నవారికి చేస్తామనడం సమంజసం కాదని అన్నారు. అదేవిధంగా కుటుంబానికి ఒక యూనిట్ మాత్రమే తీసుకుంటే చాలామంది రైతులు నష్టపోతారని అన్నారు. 2014 ఎన్నికల వాగ్దానం ప్రకారం మిత్తి, అసలు అన్ని కలిపి మాఫీ చేసి అందరికీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేయడం కోసం హైదరాబాద్‌లోని కోకాపేట్‌లోని కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు వేలం పాటేసి తెలంగాణ రాష్ట్రాన్ని అమ్ముకుంటున్నారని ఆరోపించారు. పూర్తిగా రుణమాఫీ అయ్యేంతవరకు ఏ ఒక్క రైతు కూడా పాలాభిషేకాలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కావున రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్ అని అన్నారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి, ఎల్లారెడ్డి మండలాధ్యక్షుడు రెడ్డి జనార్ధన్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డిపేట్ మండల అధ్యక్షుడు ధనుంజయ్, వైస్ ఎంపీపీ నర్సింలు, కిసాన్ సెల్ మండలాధ్యక్షులు కాశీరాం, మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్, మాజీ సర్పంచ్ నారాగౌడ్, మైనారిటీ మండలాధ్యక్షుడు యూనుస్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు నిజాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వడ్డేపల్లి సుభాష్‌రెడ్డి

సోయా పంటలో నీరు నిల్వ లేకుండా చూడాలి

- **జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్**

నవతెలంగాణ-బోధన్

సోయా పంటలో వర్షపు నీరు నిల్వ లేకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్దుర్కి, సిద్దాపూర్, ఖండ్‌గాం గ్రామాలలో ఆయన పంటలను పరిశీలించి రైతుకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సోయాబీన్ పంటలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, వర్షాలు ఆగిన తర్వాత ఎకరానికి 20 కిలోల యూరియా, 10 కిలోల పొటాష్ వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా సోయాబీన్ పంటలలో కాండం తొలుచు ఈగ, పెంకు పురుగు నివారణకు క్లోరాంట్రనిలిప్రోల్, లామ్డ సైహలోత్రిన్ 0.4 మి.లీ లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఇంచార్జి ఏడీఏ సంతోష్, కల్దుర్కి సొసైటీ వైస్ చైర్మన్ రమేష్ పటేల్, ఏఈఓ ముజామిల్ మహ్మద్, సాయిలు, రైతులున్నారు.



పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి

అభ్యాసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి

- **ఎంఈఓ నాగనాథ్**

నవతెలంగాణ-బోధన్

ఉపాధ్యాయులు విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపునకు కృషి చేయాలని ఎంఈఓ నాగనాథ్ అన్నారు. శుక్రవారం తొలిమెట్టు శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బోధన్ డివిజన్‌లోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు, బోధన్ మండలం సాలూర మండలంలోని తెలుగు మీడియం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ సెకండ్ స్పెల్‌లో గణితం శిక్షణ 4, 5 తేదీలలో నిర్వహించనున్నట్లు తెలిపారు. గణితంలోని ప్రతి అంశాన్ని శిక్షణలో తెలుసుకొని విద్యార్థుల సర్వతో అభివృద్ధికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. గణిత శిక్షణలో భాగంగా గణిత లక్ష్యాలు అభ్యాసన సామర్థ్యాలు రావడానికి నూతన కాంక్రీట్ పిటోరికల్ అప్రోచ్ ద్వారా విద్యాబోధన వర్కుబుక్‌లపైన అవగాహన, గణిత బహుళ తరగతి విద్యాబోధన మొదలైన అంశాల మీద డీఆర్పీలు హనుమాన్లు శివకుమార్ వివరించారు. కార్యక్రమంలో పెంటాకుర్దు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆలీమ్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం గెలిచింది



సంబురాల్లో పాల్గొన్న నాయకులు

- **స్టే పట్ల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాధర దేశాయ్**

నవతెలంగాణ-కోటగిరి

ప్రజాస్వామ్యం గెలిచిందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాధర దేశాయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగాధర్ దేశాయ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పరువు నష్టం కేసులో సుప్రీంకోర్టు స్టే విధించడంతో టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గంగాధర్ దేశాయ్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం గెలిచిందని కేంద్ర ప్రభుత్వం ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురిచేసినా మొక్కవోని ధైర్యంతో పరువు నష్టం కేసులో వెనకడుగు వేసేది లేదని పేర్కొన్న రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టు స్టే విధించడంతో కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టం మనోహర్, నాయకులు వేణు, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు

సోయా చిక్కుడు పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని అంబేద్కర్‌నగర్ రైతులు పండించిన సోయా చిక్కుడు పంటలను రుద్రూర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శుక్రవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో ప్రథమ శ్రేణి ప్రదర్శనలో భాగంగా క్షేత్రస్థాయిలో వాటిని పరిశీలించారు. ప్రతి ఏటా దారిద్ర్య రేఖ దిగువనున్న నిరుపేదలకు ఉచితంగా విత్తనాలను సరఫరా చేస్తారు.

అందులో భాగంగా సోయా చిక్కుడు పంటలు భాగంగా కేడిఎస్‌బి726 రకం ప్రథమ శ్రేణి పర్యవేక్షణలో భాగంగా వారికి అందజేశారు. అదేవిధంగా సోయాచిక్కుడులో ఏఎస్‌బీ-15 అనే చిరు సంచి వేసిన రైతుల పంట పొలాలను పరిశీలించారు. గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పంట ఎదుగుదలకు మల్టీబికె(13బి0బి45) లేదా (19 19 19) లేదా యూరియా 10 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలని వారు సూచించారు. దీనివలన మొక్కలు అధిక వర్ష ప్రభావం నుంచి కోలుకుంటాయని వారు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం.సురేష్, శాస్త్రవేత్త (సేద్య విభాగం), డాక్టర్ పి.విజయ్‌కుమార్ (సస్య రక్షణ విభాగం) స్థానిక రైతులు వసంత్ కాంబ్లే, భగవాన్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన సర్పంచ్‌లు

నవతెలంగాణ-లింగంపేట్

నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ ప్రభాకర్‌ను శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇదివరకు పనిచేసిన లింగంపేట్ ఎస్సై శంకర్ సిద్దిపేటకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండలంలో పనిచేసిన ప్రభాకర్ బదిలీపై లింగంపేట్‌కు వచ్చారు. కార్యక్రమంలో సురాయపల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ఎక్కపల్లి సర్పంచ్ సతీష్‌గౌడ్, కోమటిపల్లి ఎంపీటీసీ కళ్యాణి దత్తు, యువజన సంఘం సభ్యులు సత్యనారాయణరెడ్డి, పోతనగౌడ్, ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.



ఎస్ఐని సన్మానిస్తున్న సర్పంచ్‌లు

సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేయాలి

- **సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆధ్వర్యంలో వినతి**

నవతెలంగాణ-మద్నూర్

తమను రెగ్యులరైజ్ చేయాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు శుక్రవారం మద్నూర్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రా చప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. ఇందులో భాగంగా ఎస్.ఎస్.ఎ ఉద్యోగులను రెగ్యులరైజ్, కనీస వేతనం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

శ్మశాన వాటిక ప్రహరీకి భూమిపూజ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామానికి చెందిన పెగాడపల్లి రోడ్డు సమీపంలోనున్న శ్మశాన వాటిక ప్రహరీ గోడకు సర్పంచ్ వికార్ భాష, ఎంపీటీసీ ఎస్కే అహమ్మద్ శుక్రవారం భూమిపూజ చేశారు. బోధన్ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ అమీర్ ప్రత్యేక నిధుల నుంచి 5లక్షల రూపాయలు మంజూరు కాగా ఆ నిధులతో పనులను ప్రారంభించినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాజీ ఖాన్, భూమేష్, కే సాయిలు, సంతోష్, మౌలానా, కాజా, సురేష్, శ్రీకాంత్, రఫీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

సెక్టోరియల్ ఆఫీసర్‌కు సన్మానం

నవతెలంగాణ-భిక్కనూర్

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సెక్టోరియల్ ఆఫీసరుగా 3 సంవత్సరాలు విధులు నిర్వహించి విశిష్ట సేవలు అందించిన సెక్టోరియల్ ఆఫీసర్ మనోహర్‌ను జిల్లా ఎంఈఓ కార్యాలయ కంప్యూటర్ ఆపరేటర్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ల జిల్లా అధ్యక్షులు సంపత్, కార్యదర్శి శ్రీకాంత్, రాజశేఖర్, శైలజా, సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్లను సన్మానించిన సొసైటీ చైర్మన్

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామ సొసైటీ చైర్మెన్ బాలగోని రాజాగౌడ్ తహసీల్దార్‌గా పనిచేసిన ప్రేమ్‌కుమార్ కామారెడ్డి కలెక్టరేట్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అయన స్థానంలో నిర్మల్ జిల్లాకు చెందిన శివప్రసాద్ బదిలీపై వచ్చారు. ఇద్దరు తహసీల్దార్‌లను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పెద్ద మల్లారెడ్డి గ్రామ సచివాలయ కోఆప్షన్ సభ్యులు సతీష్ రెడ్డి ఉన్నారు.

ఇందల్‌వాయి తహసీల్దార్‌గా వెంకట్‌రావు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి తహసిల్దార్ గా వెంకట్ రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. తహసిల్దార్ల బదిలీల్లో బాగంగా ఇందల్ వాయి తహసిల్దార్‌గా పనిచేసని టివి రోజా కామారెడ్డి జిల్లా కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రావు కు డిప్యూటీ తహసీల్దార్ చందన,మండల రెవెన్యూ అధికారి మోహమ్మద్ వాహిద్, ఇతర సిబ్బంది, వీఆర్ఏలు మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చే వారికి ఇబ్బందులు కలగకుండా చుస్తామని పేర్కొన్నారు.

నేటితో ముగియనున్న రైతు బీమా నమోదు

నవతెలంగాణ-మోపాల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బీమా పథకం కింద కర్షకులు తమ వివరాలు నమోదు చేసుకునేందుకు శనివారంతో గడువు పూర్తవుతుందని మండల వ్యవసాయ అధికారి రవీందర్ మరియు ఏఈఓ చక్రపాణి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రైతు వయసు 18 నుంచి 59 ఏళ్ల మధ్య ఉండాలి 2023 జూన్ 18 వరకు పట్టాదారు పుస్తకం ఆర్‌వోఎఫ్ఆర్ పట్టా పొందిన వారు అర్హులని తెలిపారు. రైతు పూర్తి వివరాలతో సంతకం చేసిన దరఖాస్తులు మండల వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారికి అందజేయాలని ఆయన కోరారు. ఈ సుదుపాయాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జగదీష్ చందర్
- కోటార్మూరులో కార్డెన్ సర్చ్

నవతెలంగాణ-ఆర్మూర్

అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జగదీష్ చందర్ తెలిపారు.. మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్లో శుక్రవారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ పట్టణంతోపాటు డివిజన్‌లోని గ్రామాల్లో ఇండ్లు అద్దెకిచ్చే యజమానులు కిరాయి దారుల వద్ద నుంచి ఆధార్ కార్డు తీసుకున్న తర్వాత అద్దెకు ఇవ్వాలని అన్నారు. పట్టణంలోని వీధుల్లో గ్రామాలలో కొత్తగా, అనుమానాస్పదంగా తిరుగుతున్న



సరైన ధ్రువపత్రాలు లేకపోవడంతో పట్టుకున్న వాహనాలు

వ్యక్తులను గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇంటి యజమానులు ఇతర గ్రామాలకు వెళ్లడానికి ముందు పోలీసులకు సమాచారం ఇస్తే గస్తీ బృందాలు తిరుగుతాయన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇండ్లు, దుకాణాల వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. నేరాలు అరికట్టడంలో భాగంగానే కార్డెన్ సర్చ్‌ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఒక సీసీ కెమెరా 100 పోలీసులతో సమానమని వివరించారు. ఈమధ్య ఆర్మూర్‌లో జరిగిన రెండు హత్యల ఆనవాళ్లు సీసీ కెమెరాలతో గుర్తించినట్లు తెలిపారు. సీఐ సురేష్ బాబు మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల్లో మృతిచెందితే కుటుంబం అనాధగా మారుతుందన్నారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపాలని సూచించారు.

కార్డెన్ సెర్చ్‌లో 66 వాహనాలు స్వాధీనం....

మున్సిపల్‌లోని కోటార్మూర్‌లో ఏసిపి జగదీష్ చందర్ ఆధ్వర్యంలో వందమంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆధార్ కార్డులు పరిశీలించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించారు. ఈ తనిఖీలో 58 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలు, మూడు కార్ల పత్రాలు లేకపోవడంతో స్వాధీనం చేసుకొని స్టేషన్ కు తరలించారు. కాలనీలో ఒక రౌడీషీటర్, ఇద్దరూ అనుమానిత వ్యక్తులను అదుపులో తీసుకొని విచారించారు. ఈ తనిఖీలో ఆర్మూర్ డివిజన్‌కు చెందిన ముగ్గురు సిఐలు, 9 మంది ఎస్ఐలు, 25 మంది ఏఎస్ఐలు, 60 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు, సిఐలు గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్సైలు గంగాధర్, అశోక్, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

10న కలెక్టరేట్ల ముట్టడిని విజయవంతం చేయండి : తపస్

నవతెలంగాణ-సిరికొండ

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యలు సీపీఎస్ అంతం, ప్రతి పాఠశాలలో పారిశుధ్య కార్మికుల నియామకం, ఉపాద్యాయుల బదిలీలు,పదోన్నతులు మొదలగు విద్యా రంగ సమస్యలపై చేపట్టిన ఐదు అంచెల కార్యాచరణలో భాగంగా ఈనెల 10న జరగబోయే జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఉపాధ్యాయుల ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్ తెలిపారు. మండల ఎఫ్ఎల్ఎన్ శిక్షణలో శుక్రవారం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల చిన్నచూపు చూస్తున్న వైఖరికి నిరసనగా ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ సిరికొండ మండల నోడల్ ఆఫీసర్ శ్రీ రాములు, తపస్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాచర్ల గంగాధర్, తపస్ మండల గౌరవ అధ్యక్షులు మోతిలాల్ , తపస్ సిరికొండ మండల ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్, తపస్ ప్రాథమిక సభ్యులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ కార్మిక గర్జనకు తరలిన కార్మికులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించిన కార్మిక గర్జన కు జిల్లా నుండి 15 బస్సులు, 170 ఇతర వాహనాల్లో కార్మికులు వెళ్లినట్టు ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక గర్జన కోసం కేజీబీవీ, మోడల్ స్కూల్, మున్సిపల్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ శాఖల్లో పనిచేస్తున్న కార్మికులు, బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు హైదరాబాద్ కు తరలి వెళ్లారన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేసి, రెగ్యులరైజ్ చేయాలని, సంఘటిత, అసంఘటిత కార్మికులకు పని భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలని, మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 04 కోడ్ లను రద్దు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకుంటే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షులు వెంకన్న, జిల్లా నాయకులు కిరణ్, కిషన్, సాయాగౌడ్, గణేష్, రాజేశ్వర్, శివకుమార్, గోవర్ధన్, కళావతి, రజిని, రమ, సునీత, విజయ్, శాంతి కుమార్, రాము, మహేష్, సుజాత, రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

సదరం క్యాంపు కోసం స్లాట్ బుక్ చేసుకోవాలి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఈనెల 9,23 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపు నిర్వహించడం జరుగుతుందని, దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని సెర్ప్ మండల ఏపిఎం కుంట గంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం క్యాంపునకు హాజరయ్యే దివ్యాంగులు స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. ఈనెల 5 నుండి మీసేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకొని రసీదు తీసుకోవాలని పేర్కొన్నారు. రసీదులో సూచించినట్లుగా స్థలం, తేదిని బట్టి హాజరుకావాలని తెలిపారు. లబ్దిదారుడు క్యాంపునకు హాజరయ్యే సమయంలో సంబంధిత మెడికల్ రిపోర్టులు, ఎక్స్‌రే, తప్పనిసరిగా తీసుకొని రావాలని పేర్కొన్నారు. లబ్దిదారుడితోపాటు ఒక వ్యక్తికి మాత్రమే ప్రవేశం ఉంటుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ రెన్యువల్ ఉన్నవారు పాత సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సదరం సర్టిఫికెట్ గడువు ముగిసిన లబ్దిదారులు త్వరగా రెన్యువల్ చేసుకోవాలన్నారు. లేకుంటే ఆసరా పెన్షన్లు నిలిపివేయబడతాయని స్పష్టం చేశారు.

ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

- కమ్యూనిటీ నిధుల విడుదల పట్ల హర్షం




పాలాభిషేకం చేస్తున్న మున్నూరుకాపు పటేల్ సంఘాల సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని బషీరాబాద్ గ్రామంలో మున్నూరు కాపు పటేల్ సంఘాల సభ్యులు శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గ్రామంలో ఆరు మున్నూరు కాపు పటేల్ సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి మంత్రి ప్రశాంత్ రెడ్డి రూ.25 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పాలభిషేకం చేశారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి వేముల ప్రశాంత్ కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మున్నూరు కాపు పటేల్ సంఘాల అధ్యక్షులు ఆకుల నారాయణ, సర్పంచ్ సక్కరం అశోక్, ఉప సర్పంచ్ కస్తూరి విక్రమ్, నాయకులు బి.మహేష్, తోట అప్పయ్య, బందెల రాజు, నేళ్ల రమేష్, సక్కారం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి రావాలని ఆహ్వానం



ఆహ్వానం అందజేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని తుంపల్లి గ్రామానికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ సభ్యులు శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఈ నెల 12న నిర్వహించే మండల స్థాయి మెగా హెల్త్ క్యాంప్, రక్తదాన శిబిరానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జగన్ హాజరు కావాలని ఆహ్వానించారు. బాజిరెడ్డి జగన్ సానుకూలంగా స్పందించి కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతామని తెలిపారు. కార్యక్రమంలో ఏశాల మహేందర్, హరీష్, ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్, సభ్యులు వినోద్, రాజేందర్, రవి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా కృషి చేయాలి

- డీఈవో దుర్గా ప్రసాద్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలి జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం టిఎన్జీవో భవన్ నిజామాబాద్‌లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ విచ్చేసి మాట్లాడారు. ఇప్పటివరకు జరిగిన టోర్నమెంట్లలో జిల్లా క్రీడాకారులు క్రమశిక్షణతో రాణించినందుకు అభినందిస్తున్నానని అన్నారు. ముమ్ముందు జరిగే టోర్నమెంట్లలో రాణించేలా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో ప్రతి విద్యార్థి రాణించేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు అలుక కిషన్ విచ్చేసి మాట్లాడారు. జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు జిల్లాలో ఎక్కడ టోర్నమెంట్‌లు అక్కడికి వెళ్లి వాటిని విజయవంతంగా పూర్తి చేస్తున్నందుకు అభినందించారు. జిల్లా క్రీడాకారులకు టీఎన్జీవోస్ పక్షాన తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కె.సంగీతరావు మాట్లాడుతూ.. మండల స్థాయి క్రీడా పోటీలను ఆగస్టు నెల చివరి వారం వరకు పూర్తి చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర షెడ్యూల్ మేరకు జిల్లా పోటీల తేదీలను ఖరారు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్



మాట్లాడుతున్న డీఈవో దుర్గాప్రసాద్

ఫెడరేషన్ ఆధ్వర్యంలో అన్న జయంతిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీఎస్ పేట అధ్యక్షులు టి.విద్యాసాగర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బి.మల్లేష్ గౌడ్, టిజిపేట అధ్యక్షులు గోపిరెడ్డి, మాజీ ఎస్జీఎఫ్ కార్యదర్శులు మోహన్, పవన్ కుమార్, స్కూల్ గేమ్స్ కార్యవర్గ సభ్యులు ప్రేమలత, మర్యంటి గంగా మోహన్, అనిత పాల్గొన్నారు.

6న విశ్వకీర్తి ప్రతిభా పురస్కారాలు అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

ఈ నెల 6న నిర్వహించబోయే విశ్వకీర్తి ప్రతిభ జిల్లా కేంద్రంలోని న్యూ అంబేద్కర్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణ ఆచార్య, డివిజన్ అధ్యక్షులు గద్దె గంగాధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ పాలిటెక్నిక్ ఐటిఐ పూర్తి చేసి పాసైన వారు ఐఐటి నీట్ ఎంసెట్, జెఈఈ మెయిన్ 90శాతం పైన నీట్ ఐఐటిలలో సీట్ సాధించిన వారు, అత్యుత్తమ ర్యాంకులు సాధించిన వారికి అదేవిధంగా డిగ్రీ పీజీ ప్రొఫెషనల్ కోర్సులు పూర్తిచేసిన విశ్వబ్రాహ్మణ విద్యార్థిని విద్యార్థులకు విశ్వస్ఫూర్తి ప్రతిభా పురస్కారాలతోనూ అదే విధంగా నూతనంగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన విశ్వబ్రాహ్మణ ఉద్యోగులకు సర్వీస్‌లో ప్రమోషన్లు పొందిన వారికి సర్వీసులో ఉత్తమ పురస్కారాలు పొందిన వారికి, ఆయా శాఖల్లో సేవలందిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులకు ఈ సంవత్సరం ఉద్యోగ విరమణ పొందుతున్న విశ్వబ్రాహ్మణ ఉద్యోగస్తులందరికీ... ఆయా రంగాల్లో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శిస్తున్న విశ్వబ్రాహ్మణ కళాకారులకు రచయితలకు పాత్రికేయ మిత్రులకు రాజకీయ నాయకులకు విశ్వకీర్తి ప్రతిభా పురస్కారాలు ప్రదానం, సత్కార కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆచార్య జిల్లాస్థాయి ప్రతిభా పురస్కారాలకు అర్హత కలిగిన. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల చెందినవారు 9391044536, 9704496588, నంబర్లకు పేర్లను పంపవలసిందిగా తెలిపారు.

బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి

- 7న చలో కలెక్టరేట్
- బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండివెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ (బీఎల్ టి యు) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ కోరారు. 2019లో ఎన్నికల సందర్భంగా కేసీఆర్ బీడీ కార్మికులకు షరతులు లేకుండా 2016జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ ప్రకటించలేదన్నారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోగల బిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షల మంది బీడీ కార్మికులు సరైన ఉపాధి అవకాశాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారన్నారు. బీడీ కార్మికులకు షరతులు లేకుండా 216 జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న ఛలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి గృహం నుండి ప్రదర్శన ప్రారంభం అవుతుందని తెలిపారు. ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, అధ్యక్షులు కాంబ్లే మధు, జిల్లా నగర నాయకులు ప్రవీణ్ సింగ్ పాల్గొన్నారు.

మినిమం టైం స్కేల్ ఇవ్వాలని వినతి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

ఉద్యోగులందరికీ మినిమం టైం స్కేల్ ఇవ్వాలని కోరుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ పక్షాన శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమ్మర్ పల్లి కేజీబీవీ ప్రత్యేక అధికారిని గంగామణి, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం



వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

మండల అధ్యకులు ప్రవీణ్ మాట్లాడుతూ...సమగ్ర శిక్ష డీపీవోలో పనిచేస్తున్న ఉద్యోగులను, కేజీబీవీలో పనిచేస్తున్న ఎస్ఓలు, సిఆర్‌టి, పీజీ సిఆర్‌టి, నాన్ టీచింగ్ సిబ్బంది తోపాటు మండల స్థాయిలో పనిచేస్తున్న వారిని రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఆ లోపు ఉద్యోగులందరికి మినిమం టైం స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా కృషి చేయాలని కోరుతూ డిప్యూటీ తహశీల్దార్ బి. భాస్కర్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి సునీత, కేజీబీవీ సిబ్బంది, ఎంఐఎస్ సురేందర్, ఐఈఆర్ పిలు రాజన్న, శైలజ, సీఆర్పీలు అంజయ్య, రాజేష్, లలిత, తదితరులు పాల్గొన్నారు.

వరదల్లో నష్టపోయిన వారికి తక్షణ సహాయం అందించాలి

- సీపీఐ(ఎం) నాయకుల డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

వరద ప్రాంతాల్లో సీఎం పర్యటించి వరదల్లో నష్టపోయిన వారికి తక్షణమే సహాయం అందించాలని నిజామాబాద్ సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) నిజామాబాద్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పాత గంజ్ ప్రాంతంలో వరద భాదితులకోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఏరియా కార్యదర్శి పెద్ది సూరి మాట్లాడుతూ.. గత నెలలో ఏక ధాటిగా అతి నుంచి భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో జనావాసాల్లోకి వరద



మాట్లాడుతున్న నాయకులు

నీరు చేరి అనేక మంది ఇండ్లు ధ్వంసం అయ్యి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినా, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సహాయం చెయ్యకపోవడం బాధాకరమని అన్నారు. అలాగే పిల్లికి బిచ్చం వేసినట్టు వరదల్లో లక్షల్లో నష్టపోయిన వారికి 10వేలు ప్రకటించడం విడ్డూరం అని ఎద్దేవా చేశారు. అయితే సిపిఎం పార్టీ గా సామాన్య ప్రజల వద్దకు వెళ్ళి వరద బాధితుల కోసం చేపట్టిన విరాళాల సేకరణకు విశేష స్పందన వచ్చిందన్నారు. ఇది చూసైనా ప్రభుత్వం సిగ్గు తెచ్చుకొని వెంటనే వరదల్లో నష్ట పోయిన కుటుంబాలకు 10 లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి వర్గ సభ్యులు సుజాత, మహేష్, రాములు, నగర కమిటీ సభ్యులు కృష్ణ. నర్సయ్య, అనసూజ, నాయకులు కళావతి, విశాల్ తదితులు పాల్గొన్నారు.

ఐటీ రంగం విస్తరిస్తున్నారా..?

- అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రెండవ రోజు ఐటి రంగం విస్తరణ అభివృద్ధి గురించి పలు ప్రశ్నలను శుక్రవారం అడిగారు. నిజామాబాద్ నగరంలో ఐటి హబ్ ఏర్పాటు చేసినందుకు టీ హబ్ ప్రకటించినందుకు నిజామాబాద్ జిల్లా యువత తరఫున ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఐటీ ఎగుమతుల్లో భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఎన్నో స్థానంలో ఉందని, ప్రపంచ స్థాయి ఐటి కంపెనీలు తెలంగాణ వైపు ఎందుకు చూస్తున్నాయని అన్నారు. ఐటి కంపెనీలు హైదరాబాద్ లోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో విస్తరింప చేసే ఆలోచన ఏమైనా ఉందా.. శాటిలైట్ సిటీ ఏర్పాటు చేయాలని ఆలోచన ఏమైనా ఉందా.. గ్రామీణ ప్రాంతాలలో ఐటి రంగాన్ని విస్తరించే ఆలోచన ఉందా.. అని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ప్రశ్నించారు. దీనికి తెలంగాణ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు క్లియర్‌గా సమాధానం ఇచ్చారు. ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకుంటామని తెలిపారు.

సాంకేతిక విప్లవానికి కేరాఫ్ అడ్రస్.. తెలంగాణ

- అసెంబ్లీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

సాంకేతిక విప్లవానికితెలంగాణ రాష్ట్రం కేరాఫ్ అడ్రస్ గా మారిందని పీయూసీ చైర్మన్ , బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఐటీ రంగం అభివృద్ధిపై ఆయన వేసిన ప్రశ్నపై మాట్లాడారు. "ఐటీకి హైదరాబాద్ రారాజు. ఐటీ ఐకాన్ మంత్రి కేటీఆర్. ఈ ప్రభుత్వం ఐటీ రంగాన్ని హైదరాబాద్‌కే పరిమితం చేయలేదు. అన్ని జిల్లాలకు విస్తరిస్తోంది. 2014కు ముందు



మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

హైదరాబాద్ అంటే లూటీ. ఇప్పు డు హైదరాబాద్ అంటే ఐటీ. కేసీఆర్ ఫాదర్ ఆఫ్ తెలంగాణ అయితే కేటీఆర్ ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ అని నిరూపించారని అన్నారు. ఆర్మూర్ వంటి పట్టణాలకు కూడా ఐటీని విస్తరించాలని తెలిపారు. రాష్ట్రంలో సైబర్ క్రైమ్ నిరోధానికి రీసెర్చ్ సెంటర్ నెలకొల్పాలని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రం నుంచి రూ.2,41,275 కోట్ల ఐటీ ఎగుమతులు జరగడం హర్షదాయకమన్నారు. గతేడాది రూ.1,83,569 కోట్ల ఎగుమతులు చేయగా ఈ సారి 31.44 శాతం వృద్ధితో అదనంగా రూ.57,706 కోట్ల ఎగుమతులు చేయడం మంత్రి కేటీఆర్ సమర్థతకు నిదర్శనమని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. గతేడాది దేశవ్యాప్తంగా 2,90,000 కొత్త ఐటీ ఉద్యోగాలు రాగా కేవలం తెలంగాణలోనే 1,26,894 ఐటీ ఉద్యోగాలు వచ్చాయన్నారు. దేశంలో వస్తున్న ప్రతీ రెండు ఐటీ ఉద్యోగాల్లో ఒకటి తెలంగాణ నుంచే వస్తోందని ఆయన గుర్తు చేశారు. నగరానికి ఐటీ ప్రాజెక్టు ఇచ్చినందుకు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మంత్రి కేటీఆర్ కు ధన్యవాదాలు తెలిపారు.

బ్లేడు ట్రాక్టర్‌ను ప్రారంభించిన చైర్‌పర్సన్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి కృషి మేరకు స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా బ్లేడ్ ట్రాక్టర్ ను కొనుగోలు చేసుకున్నామని, దాన్ని శుక్రవారం ప్రారంభించినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత పవన్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహన్, కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

SUMMONS FOR SETTLEMENT OF ISSUES
In the court of the Hon'ble Principal Junior Civil Judge Nizamabad

O.S.No.161/2023

Between:
Mohammed Barkath Ali ...Plaintiff
and
Smt.Sayamma others ...Defendants

To,
D-7: Deepak Kumar, s/o.Ganesh Lal, aged 50 years, occupation:Business, R/o.H.No.12-5-2/1/A, Arsapally Nizamabad
D-8: Korapally Venkata Laxma Reddy, s/o. Linga Reddy, aged 55 years occ: Business, R/o.H.No.11-1-890, New NGO's Colony, Nizamabad
D-9: Gaine Baskar, s/o.Late Gaine Rajaiah, aged 51 years, occu: Business, R/o.H.No.7-13-102, Ashok Nagar, Bodhan Road, Nizamabad
D-10: Thamalapakula Gangadhar, s/o.T.Babu Rao, aged 41 years, occu: Business, R/o.H.No.6-8-78, Namdevwada, Nizamabad
D-11: Gundu Anil Kumar, s/o.Late Rajaiah, aged 45 years, occu: Business, R/o.H.No.7-13-102, Ashok Nagar, Bodhan Road, Nizamabad
D-13: Gaini Ashok, s/o.Late Rajaiah, aged 52 years, occu: Business, R/o.H.No.7-13-102, Ashok Nagar, Nizamabad.
D-14: Smt.Karam Meena, w/o.K.Raghu Mohan (d/o.Late Rajalah), aged 45 years, Household, R/0.7-13-102, Ashok Nagar, Nizamabad

Whereas the plaintiff filed suit for declaration of title, cancellation of documents, injunction, costs, etc. against you & others. Summons sent were returned unserved. You are required to appear either in person or through advocate on 22-08-2023 at 10-30 a.m to answer the claim. Take notice that, in default of your appearance the suit will be heard and decided in your absence

//By order of Court//

A.Kumardas and A.Shivaramdas, Advocates
OFFICE OF ADLA NARSING RAU 4-5-41, Amberpet, Nizamabad
Cell.9849590695

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS NIZAMABAD

Dispute No.278/2022

BETWEEN:
M/s Nimit Chits Private Limited.,Arya Nagar, Nizamabad, Rep by its: Foreman / Manager K Uday Kumar, S/o K Narsimha Chary R/O.Nizamabad. ...DISPUTANT
VERSUS
P. AKHIL & OTHERS ...OPPENENTS

OppNo.3. Mir Kazim Ali Abbasi, S/o. Mir Ikramali Abbasi Occ: MPHEO, O/o:Govt. Hospital, Bichkunda, Dist:Kamareddy.
Opp No.4. MD Habeebuddin, S/o.MD Ahmeduddin, Occ: MPHS(M), O/o:Dist.Medical & Health office, Kamareddy. R/o:H.No:9-4-49, Barkathpura Colony, Nizamabad.
OppNo.5. Donakanti Satyanarayana, S/o.D.Narsaiah, Occ: Telecom Technician. H.No.1-121/40, RTC Colony, Mubarak Nagar, Nizamabad.
OppNo.6. V.Srinivas, S/o: V.Narayana, Occ: Telecom Technician. H.No.6-23-371, Goutham Nagar, Nizamabad.
OppNo.7. M A Waheed, S/o:M A Basith, Occ:Senior Asst. O/o:Medical Health Office, Domakonda. R/o: H.No.1-1-27/10/C, Teachers Colony, Banswada, Dist: Kamareddy.
OppNo.8. Gangone Ramesh, S/o:G. Pothanna, Occ: Business H.No.6-18-316, Adharsh Nagar, Nizamabad.

The Disputant has field the dispute for recovery of amount and summon/notice sent on your address are unserved. Whereas the dispute is posted for your appearance on 23-08-2023 at 11:00 A.M you are called upon hereby to appear in person the Hon'ble Deputy Registrar of Chits Nizamabad on the said date failure of which the dispute will be head and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS//

Sd/-
Deputy Registrar of Chits Nizamabad.

తల్లిముర్రుపాలతో బిడ్డకు వ్యాధి నిరోధకశక్తి

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

నసురుల్లాబాద్ : తల్లి పాలు బిడ్డకు అమృతమని బిడ్డకు ముర్రుపాలు పట్టించడంతో వ్యాధి నిరోధకశక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి తెలిపారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని బొమ్మన్ దేవ్‌పల్లి అంగన్‌వాడీ భవనంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. తల్లి పాలును మించిన ఆహారం మరొకటి లేదన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలు పట్టించాలన్నారు. తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉంటుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, గర్భిణులు, తదితరులు హాజరయ్యారు.



నసురుల్లాబాద్‌లో..



భిక్కనూర్‌లో..

కిసాన్ తండాలో గర్భిణులకు సీమంతాలు..

రెంజల్ : కిసాన్ తండా గ్రామంలో గర్భిణులకు శుక్రవారం సీమంతాలు నిర్వహించినట్టు ఐసీడీఎస్ సూపర్వైజర్ ప్రమీల రాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మలావత్ జమున ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు మరుగుదొడ్లను శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఇంటి పెరట్లో ఆకుకూరలు కాయగూరలను తప్పక పండించి వాటిని వాడుకోవాలని అవగాహన కల్పించారు. ఆకుకూరలు కాయగూరల పంటలకు సేంద్రియ ఎరువులను వాడాలని, తల్లులకు పోషక ఆహారం సమృద్ధిగా ఉంటుందన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల వద్ద పోషణ వనాన్ని ఏర్పాటు చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ సుమలతను ఆదేశించారు. కార్యక్రమంలో సర్పంచ్ జమున విజయ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యా యులు సుదర్శన్, ఆశవర్కర్ తదితరులు పాల్గొన్నారు.

భిక్కనూర్ : గర్భిణీలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ శోభ తెలిపారు. మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ ఎంపీటీసీ సభ్యురాలు సువర్ణ ప్రభాకర్, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, మహిళలు, వార్డు సభ్యులు, గర్భిణిలు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు..

జుక్కల్ : మండలంలోని నాగల్‌గావ్ గ్రామంలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలలో సంయుక్తంగా సామూహిక సీమంతాలు నిర్వహించి, తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించినట్టు అంగన్‌వాడీ టీచర్లు అంజమని, పంచశీల పేర్కొన్నారు. జీపీ కార్యదర్శి హరీష్ పాల్గొని మాట్లాడారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కరుణ, జేపీఎస్, రెండు కేంద్రాల టీచర్లు అంజమని తదితరులు పాల్గొన్నారు.



జుక్కల్‌లో గర్భిణులకు సీమంతం



రెంజల్‌లో సీమంతం

కాంగ్రెస్‌లో పలువురి చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువా కప్పుతున్న మదన్‌మోహన్

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు జరిగాయి. ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన ప్రధాన పార్టీల కార్యకర్తలు యువకులు టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మదన్ మోహన్ వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా గౌరవంగా భావిస్తున్నాము అని తెలిపారు.

రిలే నిరాహారదీక్షకు మదన్ మోహన్ మద్దతు

మండలంలోని అన్నాసాగర్ ఎంపీటీసీ జంగిటి ఉమాదేవి గురుప్రతాప్ అన్నసాగర్ పరిధిలోని గ్రామ పంచాయతీల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మదన్ మోహన్ దీక్షలో శుక్రవారం పాల్గొన్నారు. దీక్షలో చెన్న సతీష్, అరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్‌కు నిప్పు

ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసి తీసుకెళ్తుండగా నిప్పు పెట్టిన ట్రాక్టర్ యజమాని

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చంద్రా యన్ పల్లి ప్రాంతంలోని సామ్య నాయక్ తండా అటవీ ప్రాంతంలో అటవీ భూమిని చదును చేస్తున్నారని విశ్వసనీయ సమాచారంతో చంద్రాయన్ పల్లి ఇన్చార్జి బీట్ అధికారి పవన్ కుమార్ తిరుమనపల్లి బీట్ అధికారి రాకేష్ తిరగాగ పేట బీట్ అధికారి ప్రశాంత్ తో కలిసి అటవీ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. చదును చేస్తున్న ట్రాక్టర్లు సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలిస్తుండగా జాతీయ రహదారి 44పై దేవీ తండా సమీపాన ట్రాక్టర్ యజమాని బాదవత్ ధర్మ తన ట్రాక్టర్ డీజిల్ పైప్ లాగి నిప్పు పెట్టాడు. స్థానికులు గమనించి బురద నీళ్లతో మంటలను ఆర్పినట్లు బీట్ అధికారులు తెలిపారు.

ఇందల్ వాయి ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని చంద్రాయన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సామాన్య తాండకు కొద్ది దూరంలో ఉన్న అటవీ ప్రాంతంలో కంపార్ట్మెంట్ నెంబర్ 468 గత నెలలో ప్రభుత్వం రెండు ఎకరాల 10 గుంటల పోడుభూమికి పట్టను అందజేసినట్లు వారు తెలిపారు. ఆ భూమిలో చేయకుండా దాన్ని పక్కనే ఉన్న అటవీ భూమిని చదును చేస్తున్నాడనే విశ్వసనీయ సమాచారంతో అక్కడికి వెళ్లి చూడగా ప్రభుత్వం పోడు పట్ట ఇచ్చిన భూమి కాకుండా అదనంగా అటవీ భూమిని చదును చేస్తున్నాడని దీంతో ట్రాక్టర్లు సీజ్ చేసి రేంజ్ కార్యాలయానికి తరలిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలిపారు. ఇదే విషయమై ఇందల్ వాయి పోలీస్ స్టేషన్లో ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకపరచడం, అటవీ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా చదును, ట్రాక్టర్లు ను రేంజ్ కార్యాలయానికి తరలించాలనే దానిపై ఫిర్యాదు చేసినట్లు బీట్ అధికారి పవన్ కుమార్ తెలిపారు. ట్రాక్టర్ ను తీసుకురావడానికి విశ్వ ప్రయత్నం చేసిన అది మొరాయించడంతో రహదారి వద్దనే వదిలివేయడం జరిగిందని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

మొక్కలు నాటిన ఎంపీపీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో ఎంపీపీ కుంచాల విమల రాజు, డిఆర్డిఓ పిడి చందర్ నాయక్ శుక్రవారం మొక్కలు నాటారు. డిఆర్డీవో పీడీ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత తీసుకొని రాష్ట్రాన్ని హరితవనంగా ఏర్పరచాలని సూచించారు. హరితహారంలో ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ ఐదు మొక్కలు నాటి తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల రాజు సర్పంచ్ గంగామణి గంగాధర్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, కుంచాల రాజు,ఎంపీడీవో నటరాజ్ ఏపీఎం రవీందర్ రెడ్డి, ఏపీ ఓ రవి టెక్నికల్ అసిస్టెంట్లు, ఐకెపి సిసి బాజన్న తదితరులు పాల్గొన్నారు.

కండ్లకలక కలవరం

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పలుచోట్ల వివిధ పాఠశాలల్లో చిన్నారులకు కండ్లకలక కలవర పెడుతుంది. కండ్ల కలక వచ్చిన విద్యార్థులు పాఠశాలలకు రావద్దని ఉపాధ్యా యులు సూచిస్తున్నారు. చేతులు శుభ్రం చేసుకోకుండా కండ్లను తాకినప్పుడు బ్యాక్టీరియా లోనికి చేరి కండ్ల కలక బారిన పడుతున్నారని, కండ్ల నుండి కారే నీటిని, ప్రవాన్ని శుభమైన తడిబట్టతో శుభ్రపరచాలని, ఇది తగ్గేవరకు కళ్లజోడు పెట్టుకోవాలని, కళ్లలో విపరీతమైన దురద మంట ఉంటే డాక్టర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.

నట్టల నివారణా మందు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్/రాజంపేట/లింగంపేట్

రెంజల్ మండల కేంద్రంలో సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్, ఎంపీపీ లోలపు రజిని కిషోర్ నట్టల నివారణ మాత్రలను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ విట్టల్, గోపాల్ మిత్ర భాస్కర్‌గౌడ్, రైతులు వొడ్డెన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట్ : మండలంలోని ఆర్గొండ గ్రామంలో పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలను మండల పశు వైద్య అధికారి డాక్టర్ అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఉన్న ప్రతి పశువుకు ఈ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, ఎంపీటీసీ సాగర్, సిబ్బంది సత్య లింగం, హాజీ రమేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.



రాజంపేట్ : నట్టల నివారణ మందు వేస్తున్న పశువైద్యులు

లింగంపేట్ : మండలంలోని భవానిపేట్ గ్రామంలో గాలికుంటు నివారణ టీకాలు సర్పంచ్ ఆకుతోట నరసమ్మ ప్రకాష్ చేతుల మీదుగా వేసినట్టు పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. ఎంపీటీసీ ఆకుల సురేందర్, ఉప సర్పంచ్ కొలిమి కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గ్రామాలలో రుణమాఫీ సంబరాలు

నవతెలంగాణ-భిక్కనూర్/రెంజల్

సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చిత్రపటానికి మండలంలోని రామేశ్వరపల్లి తిప్పాపూర్, అంతంపల్లి, గ్రామాల్లో గల సహకార సంఘం పాలకవర్గం ఆధ్వర్యంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సొసైటీ అధ్యక్షులు, భూమి రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : తెలంగాణలో రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి స్థానిక రైతులు పాలాభిషేకం నిర్వహించారు. సీఎం కేసీఆర్ రైతుల పక్షపాతి అని, రైతు బంధు, రైతుబీమా, రుణమాఫీలను సైతం రైతులకు అందించడం హర్షనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక రైతులు రొడ్డ లింగం, మల్లేష్, సాయిలు, సాయిబాబా, సురేష్, సంజీవ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు చేరిక

నవతెలంగాణ-మద్నూర్

బీజేపీ జిల్లా అధ్యక్షురాలు, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే అరుణ తార నాయకత్వంలో 40మంది కార్యకర్తలు శుక్రవారం బీజేపీలో చేరినట్టు మెనూర్ బూత్ అధ్యక్షులు తాంబలిరాజు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు బి.హనుమాన్లు జుక్కల్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ పంతులు తదితరులు పాల్గొన్నారు.